క్లుప్తంగా

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నార్నూర్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాడిహత్నూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూజలు చేశారు. హరిభక్త పారియణం నారాయణ్ మహారాజ్ ప్రవచనాలు చేశారు. సర్పంచ్ రాథోడ్ మధుకర్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, రితేష్ రాథోడ్, ఉప సర్పంచ్ విష్ణు ఫడ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో ఈనెల 6న నిర్వహించే బహిరంగా సభను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు దాసరి బాబాన్న, రాళ్లబండి శంకర్, సూర్య వరప్రసాద్, చిక్కు పొచ్చన్న, తొగరి ప్రకాష్, సాయిబాబా, సత్యనారాయణ, ప్రశాంత్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం

బోథ్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్‌లను బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎంతో మంది ఉద్యమకారుల కారణంగానే తెలంగాణ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శి తుకారాం, కృష్ణ, వెంకటేశ్, భోజన్న, రవితేజ, సాయి, రాజన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

'ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోంది'



ట్రోఫీ అందజేస్తున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

నేరడిగొండ: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడూర్‌లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు వారం రోజులుగా కొనసాగుతున్నాయి. ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాంతో కలిసి గెలుపొందిన జట్లకు ట్రోఫీ అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గాదె శంకర్, షేక్ ఫయ్యాజ్, చొక్కపెల్లి రాములు, భూషన్, దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రమేశ్ పాల్గొన్నారు.

గవర్నర్ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళసై సౌందర రాజన్ జన్మదిన వేడుకలను జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న కేక్‌కట్ చేసి మాట్లాడారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ బాలశంకర్ కృష్ణ, బండారు దేవన్న, దొంతుల ప్రవీణ్, గణేష్, శశికళ, సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఖాజా సిరాజొద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల బలిదానాలతోనే ప్రత్యేక రాష్ట్రం

ఇచ్చోడ: ఎంతో మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడేమానాజీ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని బోరిగామలో భూమారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమారెడ్డి వంటి ఎంతో మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తె, కధం బాబారావు, కేంద్రే నారాయణ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు సీఆర్పీల కృతజ్ఞతలు

నేరడిగొండ: సీఆర్పీలకు పదిన్నర నెలల వేతనం కాకుండా ఏడాది కాలానికి పూర్తి వేతనం ఇవ్వడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సీఆర్టీలు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు తెలిపారు. శుక్రవారం మండలంలోని లఖంపూర్(జి) గ్రామానికి రావడంతో సీఆర్టీల రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ వినంత్‌రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవార్ సోమేశ్వర్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాపురావును సన్మానించారు. సీఆర్టీలు భాగ్యలక్ష్మి, రాధ, సునీత, సౌజన్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కైలాస్‌నగర్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. శుక్రవారం ఆందోళనకు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే జోగు రామన్న ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు.

తెలంగాణ ఆవిర్భావ సంబురాలు



బోథ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బాపురావు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. బోథ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు జెండా ఎగురవేశారు. జై తెలంగాణ అని నినాదాలు చేశారు. రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని యాపల్‌గూడ రెండో బెటాలియన్‌లో కమాండెంట్ ఆర్ వేణుగోపాల్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పదో తరగతి, ఇంటర్మీడియేట్, పీజీలో ఉత్తమ ర్యాంకులు సాధించిన పోలీస్ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



తాంసి: జెండా వందనం చేస్తున్న అధికారులు



ఆదిలాబాద్‌రూరల్: బహుమతి అందజేస్తున్న కమాండెంట్



నార్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న బానోత్ గజానంద్‌నాయక్



నేరడిగొండ: బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్, జెడ్పీటీసీ



తాంసి: మండల పరిషత్ కార్యాలయంలో..



తలమడుగు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



ఉట్నూర్‌రూరల్: పూలమాలలు వేస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు



ఎదులాపురం: నృత్యం చేస్తున్న చిన్నారులు



బజార్‌హత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జయశ్రీ



ఇచ్చోడ: ముఖరా (కె) గ్రామంలో..



ఎదులాపురం: కేక్‌కట్ చేయిస్తున్న ఉపాధ్యాయురాలు



జైనథ్: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



బేల: ఎంపీడీవో కార్యాలయం వద్ద



నేరడిగొండ: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



ఇంద్రవెల్లి: మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

'కుటుంబపాలనకు చరమగీతం పాడాలి'



ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: సీఎం కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్, హస్నాపూర్, ఎన్టీఆర్‌నగర్‌లలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఐబీ చౌరస్తాలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. విద్యార్థుల బలిదానాలపై కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. తాగునీరు, సాగునీరు, పోడు వ్యవసాయం, వరి కొనుగోలు సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే రేఖానాయక్ విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చారులత రాథోడ్, ఎస్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్‌చౌహాన్, దూట రాజేశ్వర్, ఎక్బాల్, చంద్రయ్య, సునీల్ జాదవ్, పెందూర్ ప్రభాకర్, జావేద్, మధన్ పాల్గొన్నారు.

సోనియా గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోథ్: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఫ్లెక్సీకి పీసీసీ సభ్యులు వన్నెల అశోక్ మండలంలోని కౌఠ(బి) గ్రామంలో క్షీరాభిషేకం చేశారు. సోనియా వల్లే తెలంగాణ ఏర్పడిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చి మాట నిలుపుకుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి..

నేరడిగొండ: వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు రావడంతో ఆఉద్యోగులు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుతో కలిసి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆస్పత్రులు మెరుగుపడ్డాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాపురావును వైద్య సిబ్బంది సన్మానించారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, డాక్టర్లు సద్దాం, రాజు, వైద్య సిబ్బంది రాంనరేష్, హరికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణ కల్పిస్తాం



ట్రైన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్: పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో శుక్రవారం చిన్నారుల ఆటవిడుపు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమన్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణవాసుల సౌకర్యం కోసం గాంధీ పార్క్‌లో దాదాపు రూ. 2.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనునులు చేపట్టినట్లు తెలిపారు. ప్రహరీ నిర్మాణం, పంచతత్వ పార్క్, ఓపెన్ ఆడిటోరియం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. ఓపెన్ జిమ్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు అర్చన రామ్‌కుమార్, అలాల్ అజయ్, సాజీదొద్దిన్, సలీం పాషా పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అజాడే జయశ్రీ

బజార్‌హత్నూర్: అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల్లో తప్పనిసరి ప్రోటోకాల్ పాటించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు అజడే జయశ్రీ అన్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గురువారం బజార్‌హత్నూర్ మండలంలోని గంగాపూర్‌లో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రూ. 10 లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈకార్యక్రమానికి సర్పంచ్, ఎంపీటీసీలను పిలువకుండా పనులు ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానజీ, జిల్లా ఉపాధ్యక్షుడు బాబారావు పటేల్, గంగపూర్ సర్పంచ్ ఆడె శ్రీరామ్, ఎంపీటీసీ గజనంద్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, విజయ సుంగన్న, బత్తిని సుధాకర్ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ దిశగా అడుగులు

● ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

నేరడిగొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని, మనం కలలు కంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శుక్రవారం మండలంలోని దర్బతండా, లఖంపూర్(జి) గ్రామపంచాయతీల భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. దర్బతండా, లఖంపూర్(జి), సవర్గాం రోడ్, లింగట్ల, చిన్నబుగ్గారం, ఇస్పూర్, కొర్టికల్(కె), కుంటాల(బి), కుంటాల(కె) గ్రామపంచాయతీల భవన నిర్మాణాల కోసం రూ.1 కోటి 80 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, సయ్యద్ లాలు, సర్పంచ్ రాధిక, జంగు, అంబేకర్ పండరి, మహేందర్ రెడ్డి, దావుల భోజన్న, నారాయణ సింగ్, రమేశ్, భూషన్, ఫయ్యాజ్, జనార్దన్, కరణ్, సుజిల్, సీతారాం పాల్గొన్నారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఉట్నూర్ ఆర్డీవో కదం సురేశ్

ఇంద్రవెల్లి: సమాజంలో జరుగుతున్న ఘటనలు, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఉట్నూర్ ఆర్డీవో కదం సురేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. సంచలనాల కోసం కోసం కాకుండా వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇంద్రవెల్లి ప్రెస్‌క్లబ్‌కు సందర్శించి ప్రెస్ కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, ఎస్సై సునీల్, సర్పంచ్ కోరెంగా గాంధారి, అంజద్, రాజేశ్వర్, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ హక్కుపత్రాలు అందించాలి



మాట్లాడుతున్న ఉయిక విష్ణు

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు కోరారు. జిల్లా కేంద్రంలోని టీఏజీఎస్ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. శాటిలైట్ సర్వే పేరుతో ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో భూములను గుర్తించలేదన్నారు. సర్వే చేయని ఆయా గ్రామాల్లో రీసర్వే చేపట్టాలని, అర్హులందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం కిష్టన్న, మడావి నాగోరావ్, జిల్లా కోశాధికారి బైరి సోమేశ్, ఆడ అర్జున్, తుంరం ఈశ్వర్ పాల్గొన్నారు.

రైతులందరూ తరలిరావాలి

బోథ్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సొనాల గ్రామంలోని రైతువేదికలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలిపారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన రైతుబీమా, రుణమాఫీ, ఆయా అంశాలపై రైతులకు వివరిస్తామన్నారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజలు, రైతులు పాల్గొనాలని కోరారు.

యువకుడికి చేయూత

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని చాంద(టి) గ్రామానికి చెందిన కప్లే ఆకాష్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు విరాళాలు సేకరించి వైద్య చికిత్స కోసం ఆర్థిక చేయూతనించారు. గ్రామస్తులకు గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీశ్, మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

గోశాలకు ఆవులు అప్పగింత

ఇచ్చోడ: బజార్‌హత్నూర్ మండలంలోని వర్తమాన్నూర్‌కు చెందిన అబ్దుల్ మొహీద్ శుక్రవారం మూడు ఆవులను మండల కేంద్రంలో ఉన్న జైశ్రీరాం గోశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకుడు ఐద రాజేశ్వర్ మాట్లాడుతూ.. మైనార్టీ వర్గానికి చెందిన మొహీద్ తన సొంత ఆవులను గోశాలకు అప్పగించడం అభినందనీయమన్నారు.

డ్రెయినేజీ పనులకు భూమిపూజ

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి రూ. 3 లక్షలతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణానికి ఎంపీపీ తుల శ్రీనివాస్ శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక గంగాధర్, ఎంపీటీసీ శిరీష అశోక్ రెడ్డి, మల్లెపూల రమేశ్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో ఉద్యోగం సాధించిన చంద్రకాంత్

తాంసి: మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన చంద్రకాంత్ అనే యువకుడు ఎఫ్‌సీఐ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించాడు. మార్చిలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షకు హాజరై పరీక్ష రాశాడు. గురువారం విడుదలైన ఎఫ్‌సీఐ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఎఫ్‌సీఐలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. దీంతో చంద్రకాంత్‌ను గ్రామస్తులు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులకు వైద్యులు పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ సంపత్ కుమార్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు గోపాల్‌రావు, అంజన్, షరీఫ్, శుభం, రామారావు, రమేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ఆదిలాబాద్: ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ కల్పన ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు కొనసాగే శిక్షణకు గాను ఫీజు రూ.15,600 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. లైట్ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్ కలవారు అర్హులని, వివరాలకు డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ విష్ణును 7382840166 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వధువు వివాహ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐహికంగా ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నం. : 1800 425 9899